AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.06/2023/SP/TS** **Date: 04-02-2023**

# ప్రశాంతినిలయ సేవలు

**(మొదటి బ్యాచ్ తేది: 31-03-2023 నుండి 10-04-2023 వరకు)**
**మరియు**
**(మూడవ బ్యాచ్ తేది: 20-04-2023 నుండి 30-04-2023 వరకు)**

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో మరియు వారి అపార కృపతో స్వామివారి దివ్యసన్నిధి ప్రశాంతినిలయంలో మనము సేవలు చేసుకునే అవకాశం మార్చి 31వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీవరకు మరియు ఏప్రిల్ 20వ తేదీ నుండి ఏప్రిల్ 30వ తేదీవరకు లభించినది.

కావున ఇప్పటి నుండే సేవాదళ్ సభ్యులను సమాయత్తము చేయవలసినదిగా మనవి చేస్తున్నాను. జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు తమ తమ జిల్లాలకు కేటాయించిన సంఖ్యను తప్పనిసరిగా పంపించగలరని కోరడమైనది.

ఈ క్రింది సూచనలను దృష్టిలో ఉంచుకొని సేవాదళ్ సభ్యులను పంపించవలెను.

1. 18 సం. నుండి 65 సం. మధ్యవయస్సుకలవారై ఉండవలెను.
2. జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు సేవాదళ సభ్యులయొక్క ఆరోగ్యమును విచారించి సేవలకు పంపించవలెను.
3. సేవలకు వచ్చువారికి సేవలు ఎట్లు నిర్వహించవలెనో అనగా ప్రశాంతినిలయములో చేయవలసినవి/చేయకూడనివి (Do's and Don'ts) తెలియజేసి పంపవలెను.
4. సేవాదళ సభ్యులు 18 సంవత్సరాల లోపు ఉన్నవారిని తమతో పాటు తీసుకురావలదు.
5. *ఎట్టి పరిస్థితులలో కూడా 18 సంవత్సరముల లోపు ఉన్నవారిని సేవకు పంపించకూడదు. ఒకవేళ పంపినచో వారిని సేవలలో తీసికొనక తిరిగి పంపించబడును.*

6. సేవకు వచ్చునపుడు ఐ.డి కార్డ్ మరియు స్కార్ఫ్ వెంట తెచ్చుకొనవలెను.

7. వీలైనంత వరకు యువతకు ప్రాధాన్యత ఇవ్వగలరు.

8. సేవాదళ సభ్యులలో కార్ డ్రైవర్, బ్యాటరీ కార్ డ్రైవర్ మరియు ట్రాక్టర్ డ్రైవర్లు ఉండునట్లు జిల్లా మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పంపగలరు.

9. సేవకు వచ్చు ప్రతి సేవాదళ్ సభ్యులు వారివెంట ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని తెచ్చుకొనవలెను.

10. పురుషులు తెల్లని దుస్తులు మరియు మహిళలు చీర లేదా సంప్రదాయ దుస్తులు ధరించవలెను.

11. సేవాదళ సభ్యులు తప్పనిసరిగా "SAI CONNECT" Mobile App ద్వారా రిజిస్టర్ అయి ఉండవలెను.

12. మొదటి బ్యాచ్ సేవాదళ్ రిపోర్ట్ చేయవలసిన తేది: 30-03-2023 ఉదయము 10.00 గంటలకు మరియు తిరుగు ప్రయాణము తేది: 10-04-2023 సాయంకాలము 4.00 గంటల తరువాత.

13. మూడవ బ్యాచ్ సేవాదళ్ రిపోర్ట్ చేయవలసిన తేది: 19-04-2023 ఉదయము 10.00 గంటలకు మరియు తిరుగు ప్రయాణము తేది: 30-04-2023 సాయంకాలము 4.00 గంటల తరువాత.

భగవానుడు మనకు దయతో ప్రసాదించిన ఈ సేవా భాగ్యమును సద్వినియోగ పరచుకొనుటకు రాష్ట్ర బాధ్యులు, జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా బాధ్యులు, సమితి/భజన మండలి కన్వీనర్లు, యువత, బాలవికాస్ గురువులు ప్రతి ఒక్కరూ సేవలో ప్రత్యక్షముగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు, సేవాదళ్ సమన్వయకర్తలు తమకు కేటాయించిన సంఖ్యను ఈ క్రింద పట్టికలో పొందుపరచిన విధముగా పంపించవలెను.

మిగతా వివరములకు పురుషులు శ్రీ కె.అశోక్ రెడ్డి సెల్:9177072807 (రాష్ట్ర పురుష సేవా విభాగ సమన్వయకర్త) గారిని, మహిళలు శ్రీమతి కె.గీతాపావని సెల్:9908300199 (రాష్ట్ర మహిళా సేవా విభాగ సమన్వయకర్త) గారిని సంప్రదించగలరు.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు

# జిల్లాల వారిగ కేటాయించిన సేవాదళ సభ్యుల సంఖ్య:

| క్ర. | జిల్లా పేరు | మొదటి బ్యాచ్ | | ★ | మూడవ బ్యాచ్ | |
|---|---|---|---|---|---|---|
| | | 31-03-2023 - 10-04-2023 | | ★ | 20-04-2023 - 30-04-2023 | |
| | | పురుషులు | మహిళలు | ★ | పురుషులు | మహిళలు |
| 1 | ఆదిలాబాద్ | 25 | 25 | * | 15 | 20 |
| 2 | నిర్మల్ | 5 | 5 | * | 5 | 5 |
| 3 | కొమరంభీం ఆసిఫాబాద్ | 40 | 10 | * | 30 | 10 |
| 4 | మంచిర్యాల్ | 25 | 15 | * | 15 | 10 |
| 5 | కరీంనగర్ | 20 | 20 | * | 15 | 15 |
| 6 | జగిత్యాల్ | 15 | 10 | * | 10 | 10 |
| 7 | పెద్దపల్లి | 15 | 10 | * | 10 | 10 |
| 8 | రాజన్న సిరిసిల్ల | 10 | 10 | * | 10 | 10 |
| 9 | వరంగల్ (అర్బన్) | 25 | 35 | * | 20 | 30 |
| 10 | వరంగల్ (రూరల్) | 35 | 35 | * | 30 | 30 |
| 11 | మహబూబాబాద్ | 10 | 10 | * | 10 | 10 |
| 12 | జయశంకర్ భుపాలపల్లి | 45 | 40 | * | 40 | 30 |
| 13 | జనగాం | 5 | 5 | * | 5 | 5 |
| 14 | ఖమ్మం | 45 | 35 | * | 40 | 30 |
| 15 | భద్రాద్రి కొత్తగూడెం | 25 | 30 | * | 30 | 30 |
| 16 | నిజామాబాద్ | 30 | 30 | * | 20 | 30 |
| 17 | కామారెడ్డి | 25 | 10 | * | 15 | 10 |
| 18 | నల్గొండ | 15 | 15 | * | 15 | 10 |
| 19 | సూర్యాపేట్ | 15 | 15 | * | 15 | 10 |
| 20 | యాదాద్రి భువనగిరి | 30 | 5 | * | 10 | 5 |
| 21 | హైదరాబాద్ | 40 | 60 | * | 60 | 50 |
| 22 | రంగారెడ్డి | 65 | 50 | * | 40 | 40 |
| 23 | మేడ్చల్ – మల్కాజిగిరి | 65 | 60 | * | 40 | 50 |
| 24 | వికారాబాద్ | 25 | 5 | * | 15 | 5 |
| 25 | మెదక్ | 10 | 10 | * | 10 | 10 |
| 26 | సంగారెడ్డి | 40 | 30 | * | 30 | 30 |
| 27 | సిద్ధిపేట | 30 | 30 | * | 15 | 25 |
| 28 | మహబూబ్ నగర్ | 60 | 35 | * | 40 | 30 |
| 29 | నాగర్ కర్నూల్ | 50 | 35 | * | 40 | 30 |
| 30 | వనపర్తి | 35 | 20 | * | 15 | 20 |
| 31 | జోగులాంబ గద్వాల్ | 5 | 5 | * | 5 | 5 |
| మొత్తము సభ్యులు | | 885 | 710 | * | 670 | 615 |